గ్రామీణ వ్యవసాయ వాతావరణ సేవా పథకము
భారత వాతావరణ సంస్థ
ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం
లాం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్

# వ్యవసాయ వాతావరణ బులెటిన్

**వాతావరణ సూచన : 29-01-2021**

**చిత్తూర్(ఆంధ్రప్రదేశ్) యొక్క వాతావరణ సూచన - జారీ చేయబడింది :2021-01-29 ( తదుపరి 5 రోజులలో 8:30 IST వరకు చెల్లుతుంది)**

| వాతావరణ కారకం | 2021-01-30 | 2021-01-31 | 2021-02-01 | 2021-02-02 | 2021-02-03 |
|---|---|---|---|---|---|
| వర్షపాతం (మి.మీ.) | 0.0 | 0.0 | 0.0 | 0.0 | 0.0 |
| గరిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 31.3 | 31.5 | 32.1 | 32.0 | 31.7 |
| కనిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 20.7 | 20.7 | 20.6 | 20.8 | 20.9 |
| గాలిలో తేమ శాతం-ఉ (%) | 86 | 78 | 80 | 92 | 90 |
| గాలిలో తేమ శాతం-సా (%) | 52 | 48 | 48 | 51 | 51 |
| గాలి వేగం (కి.మీ./గంటకు) | 8.3 | 8.0 | 9.2 | 8.3 | 8.5 |
| గాలి దిశ (డిగ్రీ) | 98 | 101 | 98 | 98 | 98 |
| మబ్బు ఆవరణ (ఆక్టా) | 4 | 3 | 1 | 1 | 1 |

## వాతావరణ సూచనలు :

రాగల అయిదు రోజులలో వాతావరణం పొడిగా ఉండి గరిష్ఠ ఉష్ణోగ్రతలు 31-32 డిగ్రీ సెం.గాను కనిష్ఠ ఉష్ణోగ్రతలు 20-21 డిగ్రీ సెం.గాను నమోదయ్యే అవకాశం ఉన్నది.

## సాధారణ సలహా:

ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు మామిడి పంటలో తేనెమంచు పురుగులు ఆశించి నష్టపరిచే అవకాశం ఉంది. నివారణగా ఇమిడాక్లోప్రిడ్ 0.3 మి.లీ. /లీ. నీటికి చొ.న పిచికారి చేసుకోవాలి.

## ఎస్.ఎం.ఎస్. సలహా:

వేరుశనగలో తామర పురుగులు ఆశించే అవకాశం వుంది. నివారణగా మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ./లీ. (లేక) ఇమిడాక్లోప్రిడ్ 0.3 మి.లీ. / లీ. నీటికి చొ.న. కలిపి పిచికారి చేసుకోవాలి.

## పంట ప్రత్యేక సలహా:

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వేరుశనగ | • ప్రస్తుతం పొడి వాతావరణం నెలకొని వుండి రబీ వేరుశనగలో తామర పురుగులు ఆశించే అవకాశం వుంది. నివారణగా మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ./లీ. (లేక) ఇమిడాక్లోప్రిడ్ 0.3 మి.లీ. / లీ. నీటికి చొ.న. కలిపి పంట పై పిచికారి చేసుకొన్నట్లైతే వేరుశనగలో రసం పీల్చు పురుగులైన మొవ్వు కుళ్ళు తెగులు రాకుండా నివారించవచ్చును. పొలం లోపల మరియు పొలం వెలుపట పార్థీనియం వంటి కలుపు మొక్కలు లేకుండా నివారించుకోవాలి. పంటకు నీటి ఎద్దడి లేకుండా మరియు పోషక లోపం లేకుండా చూడాలి. |

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వరి | • ప్రస్తుత వాతావరణం వరిలో కాండం తొలుచు పురుగు మరియు ఆకుముడత పురుగు ఆశించడానికి అనుకూలం. నివారణగా క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. (లేక) కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 2 గ్రా./ లీ. నీటికి కలిపి పిచికారి చెయ్యాలి. |
| మైజ్ | • ప్రస్తుత వాతావరణంలో బాల్య దశలో వున్న మొక్కజొన్నలో కాండం తొలుచు పురుగు ఆశించడానికి అవకాశం వుంది. నివారణగా పైరు విత్తిన 12,13 రోజులకు ఎకరానికి 3 కిలోల కార్బోఫ్యురాన్ గుళికలను మొవ్వులో వేసుకోవాలి. తదుపరి దశలో మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ. (లేక) కార్బరిల్ 3 గ్రా.// లీ. నీటికి చొ.న. 15 రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలి. |
| నువ్వులు | ప్రస్తుతం నువ్వులు వేసుకొంటున్న రైతులు వై. ఎల్. ఎం.- 66, వై. ఎల్. ఎం.- 17 మరియు శ్వేత వంటి రకాలను ఎన్నుకొని థైరామ్ (లేక) కాప్టాన్ 3 గ్రా./ కిలో విత్తనానికి చొప్పున విత్తనశుద్ధి చేసి విత్తుకోవాలి. |
| టమోటా | ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు టమోటాలో ముందుగా ఆశించు మరియు ఆలస్యంగా ఆశించు ఆకు ఎండు తెగులు ఆశించి నష్టపరిచే అవకాశం వుంది. నివారణగా క్లోరోథలోనిల్ 2 గ్రా. (లేక) రెడోమిల్ ఎం.జెడ్ 2.5 మి.లీ. /లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |

## ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా:

| ఉద్యానవన విభాగం | ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా |
|---|---|
| మావిడి | • ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు మామిడి పంటలో తేనెమంచు పురుగులు మరియు పక్షి కన్ను తెగులు ఆశించి నష్టపరిచే అవకాశం ఉంది. నివారణగా ఇమిడాక్లోప్రిడ్ 0.3 మి.లీ. + కార్బండిజెమ్ 1 గ్రా. (లేక) థయోఫినేట్ మిథైల్ 1 గ్రా./లీ. నీటికి చొ.న పిచికారి చేసుకోవాలి. |
| మిరప | ప్రస్తుతం మిరప పంటలో పైముడుత మరియు లోముడుత ఆశించే అవకాశం వుంది. నివారణగా ఫాసలోన్ (జాలాన్) 3 మి.లి. (లేక) డైఫెంతియురాన్ 1 గ్రా. / లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |
| వంకాయలు | ప్రస్తుత వాతావరణంలో కూరగాయ పంటలలో తామర పురుగులు ఆశించి నష్టపరిచే అవకాశం వుంది. నివారణకు ఫిప్రోనిల్ 2 మి.లీ./లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. |